## కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో పతంగుల పండుగ ..



సికింద్రాబాద్, జనవరి 14: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆదివారం నెక్లెస్ రోడ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పతంగుల పండుగలో సికింద్రాబాద్ నాయకులు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు గాలి పటాలను ఎగుర వేశారు. చిన్న పిల్లలకు పతంగులను పంపిణీ చేశారు.

## ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు



మారేడ్‌పల్లి: సంక్రాంతి సందర్భంగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తాను ఆదివారం ఆయన నివాసంలో మారేడ్‌పల్లి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం పాలక మండలి సభ్యుడు చోల్లేటి రమేశ్ కలిసి శాలువాతో సత్కరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో భోగి పండుగ

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ఆకాశంలోకి ఎగిరిన గాలిపటాలు
- తీన్‌మార్, డీజే పాటలతో ఆడి పాడిన చిన్నా..పెద్దా..



వారాసిగూడలో బిల్డింగ్‌లపై పతంగులు ఎగురవేస్తున్న యువకులు



సీతాఫల్‌మండిలో పతంగులు ఎగురవేస్తున్న నాయకుడు మేకల సారంగపాణి

సికింద్రాబాద్, జనవరి 14: సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తమ ఇండ్ల ఎదుట తెల్లవారు జామునే నిద్ర లేచి రంగు రంగుల ముగ్గులను అందంగా తీర్చిదిద్దారు. యువకులు పతంగులను ఎగురవేసారు.ఆటలు ఆడుతూ..పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు. తీన్ మార్ ,డీజే పాటలకు కేరింతలు కొడుతూ గాలి పటాల పోటీల్లో పాల్గొన్నారు.స్నేహితులు,బంధువులతో కలిసి భోగి పండుగను ఎంజాయ్ చేశారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

భోగి పండుగ సందర్భంగా తెల్లవారు జాము నుంచే ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆయా ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.సికింద్రాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో భోగి మంటలు వేసి సంబురాలు జరుపుకున్నారు.

**మార్కెట్‌లో కొనుగోలుదారుల సందడి**

బేగంపేట్: సంక్రాంతి పండగ నేపథ్యంలో లష్కర్‌లోని ప్రధాన మార్కెటైన మోండా మార్కెట్‌తో పాటు బస్తీలు, కాలనీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగులు విక్రయాల దుకాణాలు, చేరుకు విక్రయ కేంద్రాలు కొనుగోలుదారులతో సందడిగా మారాయి. గల్లిగల్లీలో పతంగులు విరివిగా విక్రయిస్తున్నారు. చిన్నా పెద్ద, తేడా లేకుండా అధిక సంఖ్యలో పతంగులు కొనుగోలు చేశారు.

**చిన్నారులకు భోగి పండ్ల వేడుక**

బన్సీలాల్‌పేట్ : చాచానెహ్రూనగర్‌లోని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రెయిన్‌బో కమ్యూనిటీ కేర్ అండ్ లెర్నింగ్ సెంటర్‌లో భోగి సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు పోసి, నువ్వుల లడ్డూలు, మిఠాయిలను నిర్వాహకులు వెంకటలక్ష్మి, పద్మ, తదితరులు అందజేశారు.



చిన్నారులకు భోగి పండ్ల వేడుక నిర్వహించిన రెయిన్‌బో లెర్నింగ్ సెంటర్ సిబ్బంది



చిన్నారులకు ఉచితంగా పతంగులను పంపిణీ చేస్తున్న ప్రజాసేవ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్‌రావు



సనత్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కాట్రగడ్డ ప్రసూన ఆధ్వర్యంలో అమీర్‌పేట్‌లోని ప్రమోద్ నివాస్‌లో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా గోదా రంగనాథస్వామి కల్యాణం ఘనంగా జరిగింది. – అమీర్‌పేట్, జనవరి 14

## వైభవంగా గోదారంగనాథస్వామి కల్యాణం



మోండా మార్కెట్‌లోని శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణోత్సం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి భక్తులు, కార్పొరేటర్ దీపికానరేశ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు కార్పొరేటర్ దంపతులను శాలువాతో సత్కరించారు. – బేగంపేట్, జనవరి 14

## పద్మశాలీలు కలిసికట్టుగా పని చేయాలి

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 14: పద్మశాలీలు ఆర్థికం, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు అందరు కలిసికట్టుగా పని చేయాలని రంగారెడ్డి జిల్లా పద్మశాలి సం ఘం ప్రధాన కార్యదర్శి ఏర్వ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు ఆదివారం పద్మశాలి సంఘం నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.



## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

బన్సీలాల్‌పేట్, జనవరి 14 : పద్మారావునగర్‌కు చెందిన స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోడ్ల పక్కన ఉంటున్న వృద్ధులు, నిరాశ్రయులు, దివ్యాంగులకు అన్నదానం చేశారు. స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షురాలు పావని, రఘు, అఖిల్, ఇర్ఫాన్, అమన్ పాల్గొన్నారు.

## హనుమాన్ సినిమాకు ఉచితంగా టిక్కెట్లు

బేగంపేట్ జనవరి 14: సంక్రాంతి పండగ సందర్భంగా పల్లవి గ్రూప్స్ విద్యాసంస్థల ప్రతినిధులు ఆదివారం సికింద్రాబాద్ అంజలి థియేటర్‌లో బస్తీ విద్యార్థులు, పిల్లలకు హనుమాన్ సినిమా టిక్కెట్లను ఉచితంగా అందజేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే సన్నివేశాలు ఉన్నందున విద్యార్థులకు ఉచితంగా టిక్కెట్లు అందించినట్లు విద్యాసంస్థల చైర్మన్ మల్కా కొమురయ్య తెలిపారు.



## నేరాల నియంత్రణకు చర్యలు



శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఆటోల ద్వారా నేరాల నియంత్రణపై అవగాహన కల్పించినట్లు రూరల్ సీఐ శ్రీనాథ్ తెలిపారు. సంక్రాంతి పండుగకు ఊర్లోకు వెళ్ల వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. – శంషాబాద్ రూరల్, జనవరి 14



అరుణ్‌జ్యోతి కాలనీలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ హేమలత

## రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

బన్సీలాల్‌పేట్, జనవరి 14: అరుణ్‌జ్యోతి కాలనీలో జరుగుతున్న వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత ఆదివారం పరిశీలించారు. సాయిబాబా మందిరం కమాన్ నుంచి అమ్మవారి ఆలయం వరకు జరుగుతున్న పనుల పురోగతిని జీహెచ్‌ఎంసీ ఏఈ నవీన్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మీపతి, శాంతికుమార్, సంధ్యారాణి, లక్ష్మీనారాయణ, నవనీత, రాణి, యాదమ్మ, అబ్బాస్, శ్రీనివాస్, కుశాల్, మురళి, నాగభూషణం, వెంకటేశ్, రుక్ముద్దీన్, రాజు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోళ్లు



మేడిబావిలో ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్

సికింద్రాబాద్, జనవరి 14: సీతాఫల్ మండి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్లు ప్రమాదకరంగా మారాయి. దీంతో పాదచారులు,వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకుండా పోతున్నదని స్థానికుల వాపోతున్నారు. డివిజన్ పరిధిలోని మేడిబావి బస్తీలో మ్యాన్‌హోల్‌పై మూతలు కుంగిపోయాయి. దీంతో అవి ప్రమాదకరంగా మారాయి. ప్రమాదాలు జరుగకముందే సంబంధిత అధికారులు వాటిని మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

హిమాయత్‌నగర్, జనవరి14: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అంబర్‌పేట సర్కిల్–16 ఏఎంహెచ్‌వో డాక్టర్ జ్యోతి బాయి అన్నారు. భోగి సందర్భంగా ఆదివారం హైదర్‌గూడ, హిమాయత్ నగర్, నారాయణగూడలో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య మహిళ కార్మికులు తెల్లవారుజామునే రోడ్లను శుభ్రం చేసి రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టి భోగి వేడుకలను జరుపుకున్నారు.

# కనుల విందుగా.. పతంగుల పండుగ

నగరంలో పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో ప్రారంభమైన కైట్స్ ఫెస్టివల్‌కు నగరవాసులు కుటుంబ సభ్యులతో తరలివెళ్లి పతంగుల పండుగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇంటర్నేషనల్ కైట్ ప్లేయర్స్ ఆపరేట్ చేస్తున్న ఆ పతంగులను చూస్తూ పిల్లలు, పెద్దలు మురిసిపోతున్నారు. మరో వేదిక స్వీట్ ఫెస్టివల్. ఇది కూడా అక్కడే అందుబాటులో ఉన్నది. విభిన్న రకాల సంక్రాంతి పిండి వంటలతో స్టాళ్లు కొలువుదీరాయి. నోరూరించే వంటకాలతో నగరవాసులకు ఆహార విందును అందిస్తున్నాయి.



సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జరుగుతున్న కైట్ ఫెస్టివల్‌లో పాల్గొని పతంగులు ఎగురవేస్తున్న నగర వాసులు











స్వీట్ ఫెస్టివల్‌లో రుచులను ఆస్వాదిస్తున్న ప్రజలు



**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CCC, AT: SECUNDERABAD**
**OS No. 7/2024**

Between:
Varadachary Badri Narayanan & Others … Plaintiffs
And
1.The Mandal Revenue Officer/Tahasildar, Secunderabad
2.All Concerned …Defendants

To
All Concerned--Def No.2

Please take notice that Plaintiffs filed above suit to declare them as Legal Heirs of deceased Late Badri Narayanan Ravi Kumar, S/o Varadachary Badri Narayanan . Plaintiff No.1 is Father, Plaintiff No.2 is Mother, Plaintiff No.3 is Wife, Plaintiff No.4 is Daughter and to declare the plaintiffs as the Legal Heirs of deceased person. The above OS No.7/2024 is posted for your appearance on 05/02/2024. You are hereby directed to appear before the Hon'ble Court either in person or through your Advocate on 05/02/2024 without fail else the suit will be heard and decided on merits.

" BY ORDER OF THE COURT"

Dt. 16/01/2024
**Sd/- KIRTI LAKSHMAN RAO**, ADVOCATE
9-3-11, St.JOHN'S ROAD,
Secunderabad-25. Cell: 9490190836
Counsel for Plaintiffs